తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
21 మార్చి 2025
సంపుటి : 266
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## బెట్టింగ్ రగడ..!

- బెట్టింగ్ యాప్స్‌లో కీలక పరిణామం
- టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు
- రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లపై కేసు

**హైదరాబాద్,**
బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా

-మిగతా 2 లో




# ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలు ఇచ్చాం

నిరుద్యోగులను మోసం చేసినందుకే బీఆర్ఎస్ ఓటమి

- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు
- జాబ్ క్యాలెండర్‌తో పాటు..కారుణ్య నియామకాలు
- మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



**హైదరాబాద్, తరంగాలు**
సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో

-మిగతా 2 లో



## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
- పక్కాగా ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

**హైదరాబాద్, తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం

-మిగతా 2 లో

## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు



- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

**సూర్యాపేట,తరంగాలు**
ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ

-మిగతా 2 లో

## చిరంజీవికి యూకే పార్లమెంట్ సన్మానం



- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం అందచేత
- చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

**హైదరాబాద్, తరంగాలు**
ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి

-మిగతా 2 లో



## 22మంది మావోల హతం

నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా

**న్యూఢిల్లీ,**
ఛత్తీస్‌గఢ్‌లోజరిగిన కాల్పుల్లో (22 మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన

-మిగతా 2 లో




## మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

- మే 7 నుండి 31వ తేదీ వరకు పోటీలు
- తెలంగాణ ఖ్యాతి..పర్యాటకానికి మహార్దశ
- ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి

**హైదరాబాద్,తరంగాలు**
హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను

-మిగతా 2 లో




## బ్యాంకులకు నాలుగు రోజులు సెలవులు

యధావిధిగా ఆన్‌లైన్ సేవలు

**న్యూఢిల్లీ, తరంగాలు**
: బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయి. వారాంతంతో పాటు బ్యాంకుల సమ్మె ఇందుకు కారణం. వచ్చే వారం దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెబాట పట్టనున్నాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మార్చి 23వ తేదీన అర్ధరాత్రి నుంచి మార్చి 25 వరకు సమ్మె కొనసాగనుంది. దీంతో

-మిగతా 2 లో



## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్,**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల

-మిగతా 2 లో

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper

# ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం

(మొదటి తరువాయి)

కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు–వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులో కోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

(మొదటి తరువాయి)

సభలో కేటీ–ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు– ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు– ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు– తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ–ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీని గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ–ఆర్ఎస్ పుట్టు–క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు– కాంగ్రెస్‌కు, ఇటు– బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 22మంది మావోల హతం

(మొదటి తరువాయి)

వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు– లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు– హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపుర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు– ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు– నిఘా సమాచారం వచ్చింది.

## బ్యాంకులకు నాలుగురోజులు సెలవులు

(మొదటి తరువాయి)

ఆ రెండు రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో యూఎఫ్‌బీయూ సమ్మెకు పిలుపునిచ్చింది . రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులతో పాటు– ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 సోమ, మంగళవారం బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు– బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. బ్యాంకు సేవలు నిలిచిపోనున్నప్పటికీ ఆన్‌లైన్ సేవలు మాత్రం అందుబాటు–లో ఉండనున్నాయి. అలాగే ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. రెండు రోజుల పాటు సెలవులు, రెండు రోజుల పాటు– సమ్మె కారణంగా నగదు లావాదేవీలు, చెల్లింపులు, అడ్వాన్సులు వంటి బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించడం, అన్ని బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయడం, పనితీరు సమీక్షలను ఉపసంహరించుకోవడం, దాడుల నుంచి బ్యాంకు అధికారులు, సిబ్బందికి భద్రత కల్పించడం. గ్రాచ్యుటీ చట్టాన్ని సవరించడం వంటి డిమాండ్లతో బ్యాంకులు సమ్మె బాట పడుతున్నాయి.

# మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

(మొదటి తరువాయి)

అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ–జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు.

# బెట్టింగ్ రగడ..!

(మొదటి తరువాయి)

ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబరాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపూర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు.

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

(మొదటి తరువాయి)

ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు– చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు– తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు. సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040–23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## చిరంజీవికి యూకే పార్లమెంట్ సన్మానం

(మొదటి తరువాయి)

సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)– 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు.

# బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

(మొదటి తరువాయి)

సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు

# ఉగాది నుంచి ఆడబిడ్డలకు సన్నబియ్యం





**-పెనుబల్లి మండలం పర్యటనలో మంత్రి పొంగులేటి**
**-రామ చంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన**
**-కల్లూరులోనూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి 20(తరంగాలు) ఖమ్మం : పెనుబల్లి/కల్లూరు :**
ఉగాది నుంచి ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.పెనుబల్లి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి రామచంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన చేశారు.అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం 15నెలలు పూర్తి చేసుకుందని తెలిపారు.ఈ వ్యవధిలో మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చామని ఇందుకు గాను ఇప్పటి వరకు 5,450 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని పేర్కొన్నారు.రూ 20,676కోట్ల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు.ఏడాదిలోనే 56వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.రూ 500కే గ్యాస్ అందించిన ఘనత తమదేనన్నారు.తాజాగా మూడు రోజుల క్రితం రాజీవ్ యువ వికాస్ అనే పేరుతో నూతన పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఒక్కో నియోజక వర్గంలో సుమారు 4000మందికి పైగా ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 25లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7లక్షల కోట్లకు పైగా అప్పులకు ప్రతినెల రూ.6500 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నామని తెలిపారు.ఆ కారణంగానే కొన్ని హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని తెలిపారు.తల తాకట్టు పెట్టైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగేళ్లలో ఇరవై లక్షల ఇళ్లు పేదలకు ఇవ్వడం లక్ష్యమని తెలిపారు.తొలి విడతలో ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.రైతుబంధు ఇచ్చామని,సన్న వడ్లకు క్వింటాకు రూ.500బోనస్ కూడా ఇచ్చామని తెలిపారు.ఇన్ని చేస్తున్నా ప్రతి పక్షాలు ఓర్వలేక తమ పై విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రామచంద్రపురంలో కొంతమంది రైతులు ఏళ్లుగా ప్రభుత్వ అటవీ భూమిని సాగుచేసుకుంటున్నారని వాటికి ప్రభుత్వం తరుపున చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం టేకులపల్లి గ్రామంలో అవిరామ్ సర్వీస్ స్టేషన్ ను ప్రారంభించారు.స్థానికంగా ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఓ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అదేవిధంగా కల్లూరు మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి ఎర్రబోయినపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు,డ్రైన్ లకు శంకుస్థాపన చేశారు.పెద్దకోరుకొండి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ తో పాటు అంతర్గత సీసీ రోడ్లు,డ్రైన్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి ప్రసంగించారు.

# అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**-అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ**



**జఫర్గడ్ ప్రతినిధి,మార్చి 20, (తరంగాలు ):**
మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అన్నారు.జాఫర్ గడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపధ్యక్షుడు రడపాక ఆదామ్ అధ్యక్షత న మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది.అలాగే మాదిగ అమరుల కుటుంబాలను గుర్తు చేసుకుని నివాళులర్పించారు. మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ " మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు.డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు.న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు.మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన పాత్రికేయ మిత్రులకు పోలీసు వారికి అధికారులకు అన్ని పార్టీలకు , సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ కలకోటి రమేష్ మాదిగ, టీడీపీ జిల్లా నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల ఏలీయా మాదిగ, బీజేపీ మండల మరపల్లి రవి మాదిగ,బీజేపీ ఓబీసీ జిల్లా నాయకులు నేరెళ్ల రాజు, ఉప్పుగల్ మాజీ సర్పంచ్ గాదె పాక చిరంజీవి మాదిగ,కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు తాటికాయ ల రాజేందర్ మాదిగ,ఎమ్మార్పీ ఎస్ మండలఅధ్యక్షులు గాదెపాక మహేందర్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు ఇల్లందుల రాంబాబు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు చాడా ఏలీయా మాదిగ, మంద శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఘనపూర్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్ మాదిగ, గుర్రం ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు అశోక్ మాదిగ ఎం యస్ పి మండల ఉపాధ్యక్షులు ఇల్లందుల యాకనాథం మాదిగ, ఎడ్ల కొమురయ్య,ఎడ్ల శ్రీనివాస్ మాదిగ, కలకోటి రాజశేఖర్ మాదిగ,గాదెపాక మధు మాదిగ, గాదెపాక అజయ్ మాదిగ,. సునీల్ మాదిగ టేకుల ప్రదీప్ గాదెపాక ప్రణీత్ మాదిగ, బొందుగుల రాజేష్ మాదిగ, గంగాధరి సురేష్,మాదిగ,శరత్ మాదిగ,కిరణ్ కుమార్ మాదిగ,

# విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి



**నర్సంపేట మార్చి 20 తరంగాలు:**
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నర్సంపేటలో జరిగిన పి డి ఎస్ యు కార్యవర్గ సమావేశంలో కొమ్ముక రవి మాట్లాడుతూ కావాలనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని అన్నారు. విద్యారంగానికి బడ్జెట్లో 23,108 కోట్లు కేటాయించడం విద్యారంగం పట్ల చిన్నచూపు చూడడమేనని ఆరోపించారు రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధించిన పాత బకాయిలే ఎనిమిది వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57 శాతం మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాసంస్థలు పాఠశాలలు కళాశాలలు వసతి గృహాలు గురుకులాలు యూనివర్సిటీలు అభివృద్ధి కావాలంటే కనీసం బడ్జెట్ లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తేనే అభివృద్ధి చెందుతాయని కానీ ఆ విధంగా కేటాయించకుండా కేవలం మొక్కుబడిగా నిధులు కేటాయించి భవిష్యత్తులో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని కేటాయించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి విద్యారంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు రమేష్ గణేష్ సాయి రవితేజ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కీచక టీచర్ కు దేహశుద్ధి



**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి 20(తరంగాలు) ఖమ్మం :**
టేకులపల్లి మండలం : తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలికను అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తూ తన కోరిక తీర్చమని వేధించడంతో ఆ బాలిక కుటుంబ సభ్యులు,గ్రామస్తులు సదరు ఉపాధ్యాయుడిని చితకబాది దేహశుద్ధి చేసిన సంఘటన బుధవారం టేకులపల్లి మండలంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రతాప్ సింగ్ హిందీ టీచరుగా పనిచేస్తున్నాడు. అదే క్రమంలో వార్డెన్ గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు.అదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలికను మంగళవారం ప్రతాప్ సింగ్ తన కోరిక తీర్చవలసిందిగా బలవ బలవంతం చేస్తూ,అసభ్యకరంగా ప్రవర్తించాడు.విషయం తెలిసి బాలిక కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాఠశాలకు రాగా,అప్పటికే ప్రతాప్ సింగ్ పారిపోయాడు.దాంతో ఆగ్రహంతో వెనుతిరిగిన గ్రామస్తులు,కుటుంబ సభ్యులు బుధవారం మధ్యాహ్నం పాఠశాలకు చేరుకున్నారు.పాఠశాలలో ఉన్న ప్రతాప్ సింగ్ ను చూసి వారంతా ఒక్కసారిగా కోపోద్రిక్తులై ఆయన మీద దాడికి పాల్పడి, చితకబాది దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

# బోనకల్ మండలం పాలడుగు (సీతానగరం) గ్రామంలో ఘటన

**-ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలోనికి దూసుకు వెళ్లిన ట్రాక్టర్: డ్రైవర్ మృతి**
**-మృతదేహంతో గ్రామ ప్రజలు ఆందోళన**



**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి/20(తరంగాలు) ఖమ్మం:**
బోనకల్ మండల పరిధిలోని పాలడుగు(సీతానగరం) గ్రామం మధిర రోడ్డు ప్రక్కన ఉన్న వ్యవసాయ బావిలోనికి ట్రాక్టర్ అదుపు తప్పి దూసుకెళ్ళిన ఘటన పాలడుగు సీతానగరం గ్రామంలో చోటుచేసుకుంది.పాలడుగు గ్రామానికి చెందిన కంచపోగు మంగరాజు నడుపుతున్న ట్రాక్టర్ బావిలో పడి మంగరాజు మృతి చెందడంతో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని.. సంబంధిత రైతు వనమా చిన్న సత్యనారాయణ ఇంటివద్ద మృతదేహాన్ని పడుకోబెట్టి న్యాయం చేయాలనీ కోరుతున్నారు.బోనకల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యవసాయ కూలీలకు నిరాశ మిగిల్చిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్.

**మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు.**



**పాలేరు ఆర్సీ 20(తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 19 మార్చి 2025న అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 2025, 26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్. వ్యవసాయ కూలీలకు నిరాశ మిగిల్చిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేసి నెలకు ?1000 చొప్పున సంవత్సరానికి 12000 రూపాయలు జీవన భృతి ఇస్తానని ఇవ్వకపోగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసిందని అలాంటి బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టటానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదని తిమ్మిడి హనుమంతరావు అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కూడా పెట్టుబడుదారులకే అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ కి.టిఆర్ఎస్ పార్టీలకు తేడా ఏం లేదని అన్నారు. వ్యవసాయ కూలీలను రోజురోజుకి ఆర్థికంగా ఎదగనీయకుండా రెండు పార్టీలు చేస్తున్నాయని. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కూడా ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి భద్రత లేని బడ్జెట్ ప్రవేశపెడుతున్నాయని ఈ మూడు పార్టీలు ఒకటేనని అన్నారు.బడ్జెట్ ప్రవేశపెట్టేముందు వ్యవసాయ కూలీల జీవనస్థితిగతులను అంచనా వేసి ప్రవేశపెట్టాల్సింది పోయి వారి కార్యకర్తలకు అనుకూలమైన బడ్జెట్ పెట్టడం సరైనది కాదని అన్నారు.

## కార్మిక ప్రయోజనాలకు
# విరుద్ధంగా రాష్ట్ర బడ్జెట్

**-ఉద్యోగులకు కార్మికులకు మేలు చేసేలా బడ్జెట్ సవరించాలి**
**-సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు**



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 20,(తరంగాలు):** రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన 2025 -26 వార్షిక బడ్జెట్లో రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని వారికి మేలు చేసేలా బడ్జెట్ సవరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాపర్తి రాజు మాట్లాడుతూ 3,04,965 కోట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కోటి యాభై లక్షల మంది ఉన్న కార్మికులకు కేవలం 900 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించి నిరుత్సాపరిచిందని అన్నారు లక్షల సంఖ్యలో ఉన్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు గురించి ప్రస్తావన లేదు పర్మినెంట్ గురించి ఊసే లేదని విమర్శించారు గ్రామపంచాయతీ మున్సిపల్ స్కీమ్ వర్కర్ల వేతనాల పెంపుదల గురించి బడ్జెట్లో కేటాయింపులు లేవు అన్నారు హమాలీ, ట్రాన్స్పోర్ట్ అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం గురించి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు పెన్షనర్లకు చెల్లించాల్సిన డిఏ బకాయిలు గాని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు ఎదురుచూస్తున్న రెండవ పిఆర్సి గూర్చి నామాత్రంగా కూడా ప్రకటన చేయలేదు రాష్ట్రంలో 73 షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాల పెంపుదల కోసం జీవో సవరించాలని ఏళ్ల తరబడి కార్మికుల పోరాడుతున్నారు వారి వేతనాలు పెంచే విధంగా కనీసం మాట కూడా మాట్లాడలేదు అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికుల సంక్షేమం కోసం పెట్టిన అంశాలు ఈ బడ్జెట్లో కనిపించటం లేవని అన్నారు వివిధ రంగాల ఉద్యోగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్ ను సవరించాలని సంక్షేమం కోసం తగిన నిధులను కేటాయించాలని లేనిపక్షంలో రాష్ట్రంలో కార్మిక వర్గం నిరసనలను ఆగ్రహాన్ని ప్రభుత్వం తొందరలోనే ఎదుర్కోక తప్పదని రాపర్తి రాజు హెచ్చరించారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-శాఖల సమన్వయంతో నిర్వాసితులకు న్యాయం చేస్తూ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి**
**-మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ,నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి20(తరంగాలు) ఖమ్మం :** మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు,నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి,రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు,రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి,మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం,మున్నేరు యాక్విడేట్ ను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి,కార్యాచరణ చేయాలని,పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని,వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరిస్థితులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి,వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది,అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత,నిర్మాణంలో మెటీరియల్,వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు,గుత్తేదారులకు వివరించారు.రిటైనింగ్ వాల్ ప్రక్కన మున్నేరు ఉన్నది అనే ఆనవాళ్ళు పోకుండా నిర్మాణంలో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన కూడా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.మున్నేరు వాల్ కు ఆనుకొని రోడ్డు,రోడ్డు ప్రక్కన డ్రైనేజీ కాలువ నిర్మిస్తున్నామని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరుపుతున్నారని అన్నారు.భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు ,డి.ఇ.రమేష్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ. క్రాంతి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల
# వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి-19(తరంగాలు) ఖమ్మం :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.97 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని పోలీస్ కమిషనర్ సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు,మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని అన్నారు. పరీక్షల సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు,స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు.పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రాణా ప్రతాప్





**నర్సంపేట మార్చి 20 తరంగాలు** ఖానాపురం మండలం బుధ బుధరావుపేట గ్రామానికి చెందిన ఎనిగితల మల్లయ్య గురువారం ఉదయం మృతి చెందగా విషయం తెలుసుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మల్లయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మంగళవారి పేట గ్రామానికి చెందిన అందే సరోజన అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గురువారం సరోజన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ నియోజకవర్గం కౌన్సిల్ మెంబర్ జల్లి మధు ఆకుల హేమంత్ కలకోటి సహదేవ్ నార్లాపురం పాపయ్య తో పాటు మహిళా నాయకురాలు కళ్యాణి జూలూరి మనీష్ కొంకిసా విగ్నేష్ మండల బిజెపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ అధ్యక్షులు జనగం పాండు జన్మదిన వేడుకలు

**-జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా. ర్యాకల శ్రీనివాస్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు జన్మదిన వేడుకలు రహదారి బంగ్లాలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సామాజిక వెత్త బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారిని శాలువాతో సత్కరించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, టౌన్ ప్రెసిడెంట్ ఏ వి కిరణ్, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కస్తూరి పాండు,పుట్ట వీరేష్ యాదవ్,నోముల మహేందర్ రెడ్డి, సిలివేరు మధు, మూలే నాగేంద్రబాబు, బాత్క్ అశోక్, పలేపాటి కొండల్, నాగారం సూరజ్, అజయ్, రసాలు శేఖర్, సుభాష్, లింగ స్వామి యాదవ్, వెంకటాచారి, శ్రీకాంత్, చుక్క శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు గ్రామ ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం



**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామ ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సుంకారి భారతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ స్థాయిలలో ఉన్న ఆడపడుచులు హాజరయ్యారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఊరు ఆడపడుచులను కలుసుకునే విధంగా చేసిన భారతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఆడపడుచులతోని కమ్యూనికేషన్ పెంచుకోవాలని, రిలేషన్ పెంచుకోవాలని ఉద్దేశంతో ఎవరు మొదలు పెట్టని కార్యక్రమాన్ని గ్రామ ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం పెడితే బాగుంటుందని ఉద్దేశంతో నిర్వహించామని తెలిపారు. కానీ ఇంత స్పందన వస్తుందని ఊహించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జాలపు వనజ, తొలిపునిరి రామచంద్రం, వాసుదేవరాజు, రఘుపతి, అవుల శోభారాణి, బి. వరలక్ష్మి,, జాలపు వనజా, సువర్ణ, వరలక్ష్మి, రాములమ్మ, రేణుక , ఎస్తర్ రాణి, రామ ఋషి, జాలపు రామిరెడ్డి, డాక్టర్ రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి జర్నలిస్టుల సభ్యత్వ నమోదు





**పాలేరు ఆర్సీ 20 మార్చి (తరంగాలు** టి డబ్ల్యూ జె ఎఫ్ .కూసుమంచి మండలంలో పనిచేస్తున్న 18మంది వివిధ సంఘాల చెందిన జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య, కర్ణబాబు ఆధ్వర్యంలో ఆయ సంఘాలకు రాజీనామాలు చేసి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘంలో చేరగా సభ్యత్వం ఇచ్చిన. రాష్ట్ర నాయకులు రాజశేఖర్ , జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరెడ్డి , నాయకులు ఖదీర్ , సాగర్ , మాధవ్ , జానీ , సుభానీ .ఈ కార్యక్రమంలో పందిరి వెంకటరెడ్డి , సారా బుడ్ల గోవిందరెడ్డి, కొండ శ్రీను, మేడవరపు రామబ్రహ్మం, రాయబరపు రమేష్, గరిణే నాగేశ్వరరావు, వడ్డెబోయిన వెంకయ్య, పోశం నాగార్జున, రాజేష్, అరవపల్లి వెంకటేష్, వేముల జనార్ధన్, తదితరులు ,పాల్గొన్నారు....

# మృతురాలికి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

-కుటుంబ సభ్యులను పరామర్శ



**గణపురం, మార్చి 20(తరంగాలు):** గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు రాష్ట్ర నాయకులు జన్న మొగిలి మాతృమూర్తి దుర్గమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునుతుల నిషిధర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య నాయకులతో కలిసి మృతురాలికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చదువు రామచంద్ర రెడ్డి , కన్నం యుగదీశ్వర్ , రాష్ట్ర నాయకులు బట్టు రవి , మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు, నాయకులు భాస్కర్ రావు ,రామచంద్ర రావు ,సోమా దామోదర్, దుప్పటి భద్రయ్య, మంద మహేష్, దుగ్గిశెట్టి పున్నం చందర్, రావు భూక్యా హరిలాల్, మాదాసు మొగిలి, పెండ్యాల శ్రీకాంత్ వేణు రావు రాజు శివరాత్రి వేణు, రాకేష్ రెడ్డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# కేటీపీపీ లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం




**గణపురం మార్చి 20(తరంగాలు):** మండలంలోని చెల్పూర్ కేటీపీపీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి కెటిపిపి మాదిగ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో పాలాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల డివిజనల్ ఇంజనీర్ నందిపాటి భాస్కర్, సీనియర్ కెమిస్ట్ మోతె తిరుపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. అంజయ్య , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రెనుకుంట్ల కిషన్, , జెరిపోతుల నర్సయ్య, మారెపల్లి రాజు, కెమిస్ట్ నాగయ్య, ఓం & ఎం , ఆర్టీజన్ కార్మికులు చిలువేరు మల్లయ్య, కొడెపాక రత్నాకర్, మోరె రవి, జెల్ల నాగేందర్, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, దామోదర్, తిరుపతి, శంకర్, ప్రశాంత్, సంపత్ భద్రయ్య, రమేష్,రాజేందర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి



**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజున భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో ఎంఎస్ఆర్ గార్డెన్లో "ఒకే దేశం ఒకే ఎన్నిక" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ అంబుజా ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎన్నికల ఖర్చు ప్రజల సమయం వృధా అవుతుందని భారత ప్రధాని ప్రియతమ నేత నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక కోసం పార్లమెంట్లో బిల్లు పెట్టడానికి ప్రజల పూర్తి మద్దతు కోసం కృషి చేస్తున్నారు. దీనిని ప్రజలలోకి విస్తృతంగా బిజెపి కార్యకర్తలు, నాయకులు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలి ఇంద్రారెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ,బిజెపి కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బిజెపి మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి చంద్రారెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సూదగాని శ్రీహరి గౌడ్, మండల యువమోర్చా అధ్యక్షులు ఫైళ్ల ప్రశాంత్, జిల్లా నాయకులు గుర్రం చైతన్య, పొడుగు వెంకటేష్ , గజ్జల మధు , వీరస్వామి, పరకాల రాంబాబు, నర్సింగరావు, గడ్డం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బీసీ సెల్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మరియు ఎస్సీ సెల్ నాయకులు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంపు మరియు ఎస్సీల వర్గీకరణ సంబంధించి బిల్లు ప్రవేశపెట్టి పాస్ చేయించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వానికి బీసీలు మరియు ఎస్సీల సంక్షేమం పట్ల ఉన్న చిత్త శుద్ధి నిరూపించుకున్నారని అందువలన వారికి, సంబంధిత మంత్రులు మరియు స్థానిక ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యలకు కృతజ్ఞతగా వారి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మరియు ఎస్సీ సెల్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,తాజా మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం ,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్టెకోలా హన్మంతు గౌడ్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు దొంతరాబోయిన నవ్య భాస్కర్, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు ఎలాగందుల శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరెళ్ల అనిల్, పంజాల నర్సయ్య గౌడ్, గుండేగాని ఐలయ్య, పైళ్ల దామోదర్ రెడ్డి, ఎలాగందుల సైదులు, యెలగందుల మహేష్,నోముల యాదగిరి, ఎలిమినేటి మురళి,చిత్తర్ల అనిల్, బూడిది శేఖర్,గుండేగాని కిరణ్, లోడి మహేష్, పరకాల అంజయ్య,రంగ స్వామి, ఉగ్గే నరేష్, రాచమల్ల కృష్ణ, రంగ పరుశరాం,గడ్డం హరీష్, కానుకుంట్ల మహేష్, విద్యాసాగర్, వేముల గణేష్, బద్దుల వెంకన్న, గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ





**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** '59 కులాలను ఏ రకంగా వర్గీకరించాలి, రోస్టర్ విధానం ఎలా ఖరారు చేయాలన్న విషయాల్లో ఏక సభ్య కమిషన్ చాలా లోతుగా విశ్లేషణలు చేసి ప్రభుత్వానికి 199 పేజీల నివేదిక సమర్పించింది. అందులో వారు ఎస్సీల 15 శాతం రిజర్వేషన్లను మూడు కేటగిరీలుగా వర్గీకరించారు. ఆ ప్రయత్నం చట్టపరంగా, న్యాయపరంగా ఉండాలన్న ఉద్దేశంతో అన్ని చర్యలు తీసుకున్నారు.ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎస్సీ వర్గాలకు న్యాయం చేయలేమని భావించి నిర్ణయాలు తీసుకున్నాం. అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందాలంటే దానికొక విధానం ఉంటుంది. రూపొందించించే చట్టంలో లొసుగులు ఉండొద్దు. శాశ్వత పరిష్కారం చూపాలని భావించాం.వర్గీకరణను దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయలేదు. ముఖ్యంగా మాదిగలు ఎవరికీ అన్యాయం చేయడం లేదు. వారి న్యాయమైన హక్కు కోసం వారు ప్రయత్నం చేస్తున్నారనే ఒక విస్తృతమైన అభిప్రాయం కల్పించడం కోసం ప్రభుత్వం ఈ కసరత్తులో పూర్తిగా ప్రయత్నం చేసింది.ఈ అంశం కొలిక్కి వచ్చే వరకు కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా జారీ చేయలేదు. ఎందుకంటే ముందు ఈ అంశం ఏదో ఒకటి తేల్చాలని, పరిష్కారం చూపాలని పట్టుదలతో పనిచేశాం. ఇంత చేసిన తర్వాత వర్గీకరణ వృధా కావొద్దు. భవిష్యత్తులో పది మందికి ఉపయోగపడాలి. అవకాశం వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. మీ సంక్షేమం, అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుంది.." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఈ సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహా , పొన్నం ప్రభాకర్ , పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేముల వీరేశం, కమ్మం పల్లి సత్యన్నతో పాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ , జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్, కేదాసి మోహన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రావు , మంచాల యాదగిరి ,యువత అధ్యక్షులు పెద్దేల్లి జంబూలయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దొబ్బలి ఆంజనేయులు ,రాష్ట్ర కార్యదర్శి రమేష్, చింత బాబు ,జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పటి హన్మతు, నిరటి ప్రభాకర్,ఆకారపు రుక్కమ్మ, బొల్లం జ్యోతి, శాలమ్మ, దశరథ్, మోచి హక్కుల పోరాట సమితి, వీరితో పాటు అసెంబ్లీ మీటింగ్ హాల్ లో వివిధ, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సి దామోదర రాజనరసింహకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# రాజీవ్ యువ వికాసం పథకం యువతి యువకులు నిరుద్యోగులుకు స్వయం ఉపాధికి గొప్ప వరం





**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డులో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువకులను నిరుద్యోగులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం "రాజీవ్ యువ వికాసం పథకం" ఆన్ లైన్ చేసుకోవడం కోసం ఉదిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి సహకారంతో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ అరుంధతి యూత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ వద్ద మహిళా భవనంలో ప్రజల సౌకర్యార్థం ఆన్ లైన్ దరఖాస్తు కేంద్రం ఏర్పాటు చేసిన దానిని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ప్రారంభించి నిరుద్యోగులతో దరఖాస్తులను ఆన్ లైన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని అన్నారు. రాజీవ్ యువ వికాస పథకంతో యువకులు నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందెందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5000 మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రూపాయలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్క లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి అట్టి రుణంపై 60% శాతం 80% సబ్సిడీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరుపితమైందన్నారు. 23వ వార్డు ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా మాజీ కౌన్సిలర్ రేణుక ప్రదీప్ వార్డులోనే ఆన్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈరోజు నుండి ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు క్యాస్ట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్లను జత చేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్లు వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 రోజున మంజూరు పత్రాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు. యువకులు నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులు అవకాశాన్ని ఉపయోగించుకొని ఉపాధి పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్కల సుదర్శన్, తోట మహేందర్, సాల్వేరు ఉపేందర్, పోకల నాగరాజు ,గోపే బాబు, ఉదిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ రమణ వాసుదేవ్, నిరుద్యోగులు బర్రె క్రాంతి ,పెంబర్తి రాజేష్ , వద్దిగళ్ళ ప్రసాద్, ప్రసాద్, మంద శ్రీవర్ధన్, గాయపాక రేవంత్, సాయి అభిరామ్, గోపేరాజు గుడెంకి ప్రమోద్, ఇటుకల మహేందర్, వరుణ్, నిఖిల్ ,యాదగిరి ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





**-కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘనపూర్,20మార్చి,తరంగాలు:** తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు.చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిల్పూర్ మండలానికి సంబంధించిన 49మంది కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 49లక్షల 5వేల 684రూపాయల విలువ గల చెక్కులను అలాగే 49మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 17లక్షల 33వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 98మంది లబ్ధిదారులకు 66లక్షల 39వేల 184రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు.సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు.3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు.నియోజకవర్గానికి మంజూరు అయినా 3,500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో 1500ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయని అన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు.ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి,ప్రతి ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు,మహిళలకు, రైతులకు, యువతకు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజులలలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు,లబ్ధిదారులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురి ఐనా చెన్నారాయి చెరువుకు సంబంధించిన భూమిని తిరిగి మత్స్యశాఖ సంఘానికి అప్పజెప్పిన ఉన్నతాధికారులు





**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామం మధిర సిద్ధాపురం గ్రామ పరిధిలో ఉన్న చెన్నారాయి చేరువుని కొందరు వ్యక్తులు వారి భూమి హద్దు దాటి కబ్జా చేసి పంట పొలం హచ్చు కట్టారు. మరియు అక్రమంగా బోర్లు వేశారు. దీనిలో భాగంగా మత్స్యశాఖ సభ్యులు ఈ భూమి చెరువు సంబంధించిది అని చెప్పిన వినకుండా మత్స్యశాఖ సభ్యులు మీదికె బూతులు తిడుతూ మీ దిక్కున చోట చెప్పుకోండి అంటు ఎవరు ఏమి చెయ్యలేరు అని దూషించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు చేసేది ఎమీలేక న్యాయ పరంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి మరియు ఎమ్మార్వోకి పిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు సర్వేడిపార్ట్ మెంట్ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో కబ్జా గురి ఐయిన భూమిని మత్స్యశాఖ సంఘానికి తిరిగి అప్ప చెప్పడంతో మత్స్యశాఖ సంఘం సభ్యులు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట వెంకటేష్ , కార్యదర్శి దండు ప్రసన్న ,ఉపాధ్యక్షులు దండు రమేష్,దండు గోపాల్, ఉడుత సత్తయ్య, దండు సతీష్, యాట ప్రవీణ్ ,దండు నరేష్, దండు మల్లేష్ ,యాట మల్లేష్ , దండు శశి, ముదిరాజ్ సభ్యులు,మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.


## వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తి నిచ్చిన బడ్జెట్

**-కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్**



**పర్వతగిరి,20మార్చి,తరంగాలు:** రాష్ట్ర బడ్జెట్ 2025-26 ప్రవేశపెట్టిందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి బడ్జెట్ ను బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని అయితే గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ విలేఖర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల 65 కోట్ల ప్రణాళికతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చిన బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు, స్కూలు, విశ్వవిద్యాలయాలు, రైతన్నలకు,ఇటు విద్యుత్తు,నీటిపారుదల శాఖ, వైద్యం, పౌరసరఫరా,రోడ్లు భవనాలు,ఒకటి కాదు అన్ని వర్గాలు అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చిందని, ఆమోదయోగ్యంగా ఉన్నదని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులు సంతోషంగా పరీక్షలకు వెళ్ళాలి



**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** 10 వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు అంతా మంచే జరగుతుంది అంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్రస్వామి మాదిగ.క్రమంగా విద్యార్థులు ఈ నియమాలను పాటించాలి అంటున్నారు.1. ప్రతి రోజు రాత్రిపూట 10 గంటల దాక చదవండి.2. తెల్లవారు ఝామున 4.30 లకు నిద్రలేవండి.3. మనసులో ఆందోళన లేక ప్రశాంతం గా వుండండి.4. ఎట్టి పరిస్థితులలోను రాత్రి పూట నిద్రాభంగం కానివ్వకండి.5. ఉదయం 4.30 to 6.30 వరకూ చదవండి. మధ్యలో కాస్త ఎక్సర్సైజ్ (యోగ, ధ్యానం) చేయండి6. ఒక అరగంట విశ్రాంతి తీసుకోండి.7. అరగంట కాల కృత్యాలకు, స్నానానికి కేటాయించండి.8. తర్వాత పుస్తకం (మెయిన్ పాయింట్లు) తిరగెయ్యండి.9. పౌష్టికాహారం లైట్ గా తీసుకోండి.10. ఉదయం 8.30 కల్లా దూరం వారు, 8.45 కల్లా దగ్గర వారు పరీక్షకు బయలుదేరండి. 8:30 నుండి తొమ్మిదిన్నర వరకు గంట సేపు ఎవరితో మాట్లాడకండి.11. 8.50 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోండి. తోటి విద్యార్థులతో మాట్లాడకండి. 12. ప్రశాంతం గా పరీక్ష హాలు లోకి చిరునవ్వుతో వెళ్ళండి.13. ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి. 14. బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాయండి.15. చివరకు,తెలియని ప్రశ్నలు , ఛాయస్ ట్రై చేయండి అంటున్న యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్రస్వామి మాదిగ.

## సూర్యాపేట పర్యటనలో కేటీఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** రాష్ట్ర వ్యాప్తంగా కేటీఆర్ విస్తృత స్థాయి పర్యటనలో భాగంగా సూర్యాపేటలో జగదీశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం రోజు కేటీఆర్ ని కలిసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,వీరితోపాటు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గ్యాదరీ కిషోర్,మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్లు రెడ్డి,తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన బొట్ల కవిత



**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ బొట్ల కవిత గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినారు. ఆమె వెంటా మహిళా కాంగ్రెసు నేతలు పాల్గొన్నారు.

## నిమ్మాని శేఖర్ రావుకు మంత్రి కొండా సురేఖ సన్మానం

**అధిక మోతాదులో మామిడి సాగు చేయడం అభినందనీయం**



**వరంగల్ ప్రతినిధి,20మార్చి,తరంగాలు:** ప్రముఖ న్యాయవాది,రైతు నిమ్మాని శేఖర్ రావును రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సన్మానించారు.గురువారం వరంగల్ నగరంలోని ముసలమ్మ కుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ను మంత్రి కొండా సురేఖ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ప్రారంభించారు. తొలుత అధికారులు మంత్రి సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్ డాక్టర్ సత్య శారద లకు ఘన స్వాగతం పలికారు.మంత్రి సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు లకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించి రిబ్బన్ కట్ చేసి మంత్రి సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారదా మార్కెట్ ను ప్రారంభించారు.తదనంతరం రైతుల దగ్గరి నుంచి తీసుకొని వచ్చిన మామిడి పండ్లను వ్యాపారస్తులు కొనుగోలును ప్రారంభించారు.మామిడి పండ్లను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న పెద్ద ఆసామి నిమ్మాని శేఖర్ రావును శాలువాతో మంత్రి సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్ సత్య శారదా లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## సిఎస్ఐ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ




**గణపురం మార్చి 20(తరంగాలు):** మండలంలోని గాంధీనగర్ సిఎస్ఐ పాఠశాల పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్, లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రభాకర్ మారపెల్లి పరీక్ష సామాగ్రీ అందజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అన్నా జాన్, సిబ్బంది శివాజీ, రత్నం బాబు లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ను మొగుళ్ళపల్లి ఎస్ఐ.బి. అశోక్ అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

## నిత్యావసర సరుకులు అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు



**రాయపర్తి,20మార్చి,తరంగాలు:ఇ**
బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఉంటుందని ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గిరికత్తుల కొమురయ్య తండ్రి గిరికత్తుల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ నాయకులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా 50 కిలోల బియ్యం,వంట నూనె అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్,మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,పార్టీ ముఖ్య నాయకులు పులి సోమయ్య,నేరెళ్ల రాములు, పూస కుమార్,పులి అంజయ్య,ఎండీ షేరజ్ పాషా, కొమ్ము కుమార్,పుల్ల శ్రీను,పూస రాజేష్,కాసారం రామ్ రెడ్డి,బట్టు వీరు,గోలి సంపత్,జీయముల, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

**-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ టోప్పో**





**కేసముద్రం,మార్చి 20, (తరంగాలు)**
గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి, మండలలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎంపికైన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన,పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు,త్రాగునీరు,విద్యుత్ సరఫరా,ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని,పరీక్ష జరిగే సమయాలలో పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ల మూసివేత,144 సెక్షన్ విధించడం,తదితర అన్ని విషయాలు సంబంధిత తహసిల్దారులు, చీఫ్ సూపర్డెంట్స్,విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.పరీక్షలు సమయాలలో ప్రమాణ సదుపాయం టైం టు టైం బస్సులు నడపాలని తెలిపారు.వేసవి కాలంలో నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉండాలని సూచించారు.

# జర్నలిస్టుల సంక్షేమమే "టీడబ్ల్యూజెఎఫ్" లక్ష్యం..





**-జర్నలిస్టులందర్ని ఒకే తాటిపై నడిపిద్దాం**
**-ఖమ్మం జిల్లాలో నెంబర్ వన్ స్థానం టి డబ్ల్యూ జె ఎఫ్ అవుతుంది..**
**-టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్..**
**-జర్నలిస్టుల కోసం అనేక పోరాటాలు నిర్వహించాం:కె శ్రీనివాస్ రెడ్డి**
**-కూసుమంచిలో ఉత్సహంగా జర్నలిస్ట్ ల సభ్యత్వ నమోదు కార్యక్రమం...**

**పాలేరు ఆర్సీ 20మార్చి (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా, టీ డబ్ల్యూ జె ఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) పనిచేస్తుందని, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించడం టీడబ్ల్యూజెఎఫ్ తోనే సాధ్యమైందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. రాజశేఖర్ అన్నారు .జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ సభ్యత కార్యక్రమం సీనియర్ జర్నలిస్ట్ లు పెంద్ర అంజయ్య, ఉల్లోజు కర్ణబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ నాయకులు, జర్నలిస్ట్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో, జిల్లాలో జర్నలిస్టుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తున్న సంఘం టీడబ్ల్యూజెఎఫ్ సంఘం మాత్రమేనని అన్నారు. ఈ సంఘం ద్వారా అనేక విజయాలు సాధించామని గుర్తు చేశారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి, అందులో విజయం సాధించామని తెలియజేశారు. అలాగే ఆర్టీసీ బస్సులో, ఏసీ బస్సులను జర్నలిస్టులకు సౌకర్యం కల్పించింది టీ డబ్ల్యూజెఎఫ్ అని గుర్తు చేశారు. జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ వైద్యంతో పాటు, ప్రభుత్వ హాస్పిటల్ లో కూడా మెరుగైన వైద్యం చేయించడం కోసం సంఘం పోరాటం చేయడంతో, వారి పోరాట ఫలితంగా ప్రభుత్వం సిఫారసులు చేయడం జరిగిందని అన్నారు.జర్నలిస్టుల ఐక్యతతోనే ఏదైనా సాధ్యం .ఖమ్మం జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించడం ఖాయమని, జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండాలని, ఒకే గొడుగు కిందకు రావాలని వి6 జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సంఘం నాయకులు ఖదీర్ పిలుపునిచ్చారు. ఈ సంఘం ఎల్లప్పుడూ మీకు తోడ్పాటు అందిస్తుందని, మండలంలోని నూతనంగా సభ్యత్వం తీసుకున్న వారికి టి డబ్ల్యూజెఎఫ్ ఎల్లప్పుడూ మీకు అండదండలుగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు. కొత్తగా యూనియన్లో చేరిన వారిపై కొందరు జర్నలిస్టులు తప్పుడు ప్రచారం చేస్తే కచ్చితంగా ఊరుకునేది లేదని, తరువాత జరిగే పరిణామాలకు వారే బాధ్యులు అవుతారని హెచ్చరించారు.గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం పోరాటం చేస్తున్నాం .ఖమ్మం జిల్లాలో టీడబ్ల్యూజెఎఫ్ సంఘం ఆధ్వర్యంలో పట్టణ స్థాయి జర్నలిస్టుల తో పాటు గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం పోరాటం చేస్తున్నామని, ఈ పోరాట ఫలితంగా సక్సెస్ కూడా చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో ఏ సంఘం కూడా గ్రామీణస్థాయి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయలేదన్నారు. మా పోరాటానికి మండల స్థాయిలో జర్నలిస్టుల సపోర్టు మాకు ఉంటే, మీ పోరాటం తోడు ఉంటే జయించలేనిదేమి ఉండదన్నారు. మీ అందరికి తోడుగా ఉంటామని హామి నిచ్చారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం.కూసుమంచి మండలంలో టీడబ్ల్యూ జె ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. మండలంలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న 18 మంది జర్నలిస్టులకు టీడబ్ల్యూజెఎఫ్ నూతన సభ్యత్వలను రాష్ట్ర, జిల్లా నాయకత్వం అందజేశారు. టి డబ్ల్యు జే ఎఫ్ సీనియర్ సభ్యులు కర్ణబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నాయకులు వేగినాటి మాధవరావు,జానీ, సుభానీ, మండల సభ్యులు పెంద్ర అంజయ్య, ఎస్. గోవిందరెడ్డి, పందిరి వెంకట్ రెడ్డి,గరిణి నాగేశ్వరరావు, ఎండీ. రంజాన్ అలీ, వడ్డెబోయిన వెంకయ్య, కొండా శ్రీనివాస్, భూక్య రాజేష్, మెడవరపు రామబ్రహ్మం, కొలికపొంగు సతీష్, వి. జనార్ధన్, వెంకటేశ్వర్లు, కొమ్ము వెంకటేష్, పోశం నాగార్జున, రాయబారపు రమేష్, ఎస్. కె. జాఫర్, తదితరులు పాల్గొన్నారు...

# అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్

**-వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ వెంకటయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ**
**-వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చిన బడ్జెట్**



**వర్ధన్నపేట ప్రతినిధి,20మార్చి,తరంగాలు:**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రూపొందించారని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ 2025-26రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని,రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి బడ్జెట్ ను బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని,తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల 65 కోట్ల ప్రణాళికతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చినటువంటి బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు ,నిరుద్యోగులకు, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, స్కూలు, విశ్వవిద్యాలయాలు,రైతన్నలకు,ఇటు విద్యుత్తు, నీటిపారుదల శాఖ, వైద్యం, పౌరసరఫరా, రోడ్లు భవనాలు, ఒకటి కాదు అన్ని వర్గాలు అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చింది ఆమోదయోగ్యంగా ఉన్నదని అన్నారు. బడ్జెట్ పై బిఆర్ఎస్,బీజేపీ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తున్నారని,కానీ ప్రజలు వారి మాటలను పట్టించుకోరని తెలిపారు.

# సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్

**-బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన కాంగ్రెస్ కు కృతజ్ఞతలు**
**-టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు**



**వరంగల్ ప్రతినిధి,20మార్చి,తరంగాలు:**
సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేసిందని టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు అన్నారు.టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేరకు గురువారం వరంగల్ బార్ అసోసియేషన్ అంబేద్కర్ హాల్ లో న్యాయవాదులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కుల జనగణన ఎక్సేరే లాంటిదని,సామాజిక న్యాయమే తన జీవిత లక్ష్యమని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి,అసెంబ్లీ ఎన్నికల వేళ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు వరంగల్,హనుమకొండ జిల్లా న్యాయవాదులు గురువారం కోర్టులోని అంబేద్కర్ హాల్ లో మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ముద్దసిర్,కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,రాష్ట్ర కన్వీనర్లు కూనూరు రంజిత్ గౌడ్, పిల్లి కార్తీక్,కందుకూరి రజనీకాంత్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అద్యక్షులు శామంతుల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు,పులి సత్యనారాయణ,ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు మాట్లాడారు.దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రంలో కుల జనగణన జరిపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,బీసీ ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటినా 60 శాతం పైగానున్న బీసీ జనగణన చేయకపోవడం దుర్మార్గమని,అణగారిన వర్గాల దుస్థితిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీల కోసం ఏబీసీ వర్గీకరణ బిల్లును ఒకేరోజు అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప విషయమని అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ,టీపీసీసీ అద్యక్షులు మహేష్ గౌడ్,మాజీ ఎంపీ మధుయాష్కీ,ఇతర మంత్రులకు తెలంగాణ అణగారిన వర్గ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.అసెంబ్లీలో బిల్లు తీర్మానంతోనే బీసీలు ఆగిపోరాదని రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టం చేసే వరకు పోరాటం చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన న్యాయవాదులు బీసీ రిజర్వేషన్లు చట్టం అయ్యే వరకు మరో తెలంగాణ ఉద్యమంలాగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గునిగంటి శ్రీనివాస్,దయాన్ శ్రీనివాస్,కొక్కొండ రమేష్,సిద్దునాయక్,చిర్ర రాజు,రమేష్ నాయక్, సురేష్,ఎగ్గడి సుందర్ రామ్,పల్లె ప్రశాంత్,శ్రీలత, ప్రియాంక,తులసిగారి రాజబాపు,అమృత రావు, దండు మోహన్,హరీష్,చింత నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# నిరుపేద కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత

**రాయపర్తి,20మార్చి,తరంగాలు:** ఇటీవల అనారోగ్యం కారణంగా నిరుపేద కుటుంబానికి చెందిన యజమాని మరణించగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూతను అందించి ఔదార్యం చాటుకున్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ బాధిత కుటుంబాలకు అండగా నిలిచింది.రాయపర్తి మండలం కొలన్ పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నాగండ్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించిన 50 కిలోల బియ్యం,వంట నూనె ల ను సహాయంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధికార



ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,బిఆర్ఎస్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు వంగాల నర్సయ్య,తోట నర్సింగం, కొమ్ము రాజు, సోమునారీ, యాదగిరి యోగానంద్, వెంకన్న ,సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**



**పాలేరు ఆర్సీ 20 మార్చి (తరంగాలు).**
కూసుమంచి వివిధ చికిత్సల అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను ఆయా లబ్ధిదారులకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కూసుమంచి మండల నాయకులు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 25 చెక్కులకు గాను రూ.6.89 లక్షలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "అత్యవసర ఆరోగ్య సమస్యలున్న వారికి అపన్న హస్తంగా నిధి ఉపయోగ పడుతుంది. బాధితులకు భరోసా కలిగిస్తున్నది అని అన్నారు". తమకు ముఖ్యమంత్రి సహాయ నిధులు రావడానికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, నాయకులు మొహమ్మద్ హాఫీజ్ ఉద్దీన్, మాదాసు ఉపేందర్ రావు, బారి వీరభద్రం, కంచర్ల జీవన్ రెడ్డి, ముల్కురి శ్యామ్ సుందర్ రెడ్డి, మల్సూర్, బిక్షం నాయక్, చాట్ల సత్యనారాయణ, బిష్మ చారి, కణతల నాగయ్య, కొండ శ్రీనివాస్, మరియు యూత్ విభాగం బెల్లంకొండ శరత్ గౌడ్, ఆధురి శేఖర్ రెడ్డి, మొహమ్మద్ రఫీ, ధర్మతండా వడిత్య కుమార్ నాయక్, వడిత్య సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

**-పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి,20మార్చి, తరంగాలు:** ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు.స్వతంత్ర సమరయోధులు షహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 21 న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో,అదే రోజున పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో,మార్చి 23 న ఎంజీఎం ఆసుపత్రి వరంగల్ లో ఉదయం. 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ మూడు రక్తదాన శిబిరాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత,సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడంలో భాగంగా 1,50,000 యూనిట్ల బ్లడ్ సేకరించడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో,భారత్ లో 28 రాష్ట్రాలు,6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా




33 జిల్లాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్,వివిధ స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు,ఎన్.ఎస్.ఎస్,ఎన్.సి.సి వాలంటరీల సహకారంతో మొత్తం 150 రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.18 - 60 సంవత్సరాల వారు ఆరోగ్యంగా ఉన్న స్త్రీ,పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105,కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108,బొట్టు కమలాకర్ 9951751796, గజ్జెల సుమన్ 9494804438,అలువాల పృథ్వి 7993997791, ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136,మునిగాల రాంప్రసాద్ 9959966257,ఎస్కె ముస్తఫా 8639865411, ఊరటి రవికుమార్ 9885795510,మోడం రాజశేఖర్ 9000363432,మండల భూపాల్ 9955004419,అల్లాడి సాయిరామ్ 8008517442 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్,ఊరటి రవికుమార్,సృజన, జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవ శాత్తుబావిలో పడి వ్యక్తి మృతి

**కేసముద్రం,మార్చి 20, (తరంగాలు)** ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది.కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి సమయంలో రంగాపురం గ్రామానికి చెందిన ఎస్.కె బోలెషా వాలి (55) తండ్రి యాకుబ్ అలీ ముస్లిం,కూలి అను వ్యక్తి దేవుని పండక్కి వెళ్లి త్రాగిన మైకంలో రంగాపురం గ్రామ శివారు గుగులోత్



చంద్రు కి చెందిన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి చనిపోయాడు.అట్టి విషయం గురువారం మధ్యాహ్నం సమయంలో చుట్టు పక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు చెప్పగా తన కుమారుడు ఎస్ కె.సద్దాం, వయస్సు 30, చికెన్ సెంటర్ అను వ్యక్తి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎస్సై తెలిపారు.

# కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులుగా చీపిరి యాకయ్య



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 20 తరంగాలు:**
కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా అధ్యక్షులుగా మహబూబాబాద్ పట్టణం గుమ్మడూరుకు చెందిన చీపిరి యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేలారామ్మూర్తి తెలిపారు గురువారం జరిగిన కేవీపీఎస్ జిల్లా విస్తృత సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు సమక్షంలో ఎన్నికైనట్లు చెప్పారు చీపిరి యాకయ్య మూడు దశాబ్దాలుగా సామాజిక ఉద్యమాలలో పాల్గొంటున్నారని ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఎస్సీ ఎస్టీ కమిషన్ సాధించిన పోరాటంలోఆయన పాల్గొన్నాడని చెప్పారు.కెవిపిఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ శేషం ప్రశాంత్, సదువాల అనిల్ కుమార్, నిడిగొండ చంటి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ లు హాజరయ్యారు.జిల్లా నాయకులు జిన్నా లచ్చయ్య, చింత ఎల్లయ్య, మందుల యాకూబ్, మందుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సత్తన్న చిత్రపటానికి పాలాభిషేకం

**గణపురం , మార్చి 20(తరంగాలు):** అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. భూపాలపల్లి వ్యవసాయ శాఖఉపాధ్యక్షులు రేపాక రాజేందర్ ఈసందర్భంగా మాట్లాడుతూ బీసీలకు చట్టసభలలో 42% రిజర్వేషన్లు కల్పించినందుకు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు,నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి సహచర మంత్రివర్గానికి ,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్ గౌడ్.బీసీ సెల్ మండల అధ్యక్షుడు






మేడిపల్లి రాజు గౌడ్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అరుముల్లా ఎల్ల స్వామి. రైతు విభాగం మండల అధ్యక్షుడు. చింతరెడ్డి సమ్మిరెడ్డి. గ్రామకమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ.మాజీ కోఆప్షన్ ఎండి చోటేమియా. మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య. మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ ,మహిళా కాంగ్రెస్ భూపాలపల్లి బ్లాక్ అధ్యక్షురాలు బల్బురి సరస్వతి. ముప్పిడొజు ఉమా.మాజీ ఉపసర్పంచులు ఉడుత రవీందర్. ములుగురి రాజు. Sc సెల్ ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి రమేష్.బీసీ సెల్ ఉపాధ్యక్షులు. గంధం ఓధాకర్. సీతారాంపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు పీట్ల రంజిత్ . సీనియర్ నాయకులు సుంకరి సుధాకర్ రెడ్డి.దూడపాక దుర్గయ్య.. రేగురి లక్ష్మారెడ్డి.పున్నం. పసునూటి శంకర్.ఎస్కే జానీ. ఎస్.కె కాశీం. తక్కలపల్లి దేవేందర్.తదితరులు పాల్గొన్నారు

# మల్యాల ఉద్యాన కళాశాలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నియామకాలు.

**-మల్యాల హెచ్ ఆర్ ఎస్ లో పనిచేసిన కార్మికులకు అవకాశం కల్పించాలని ఏఐటియుసి ఆందోళన..**

**-కార్మికులను ఆదుకోవాలి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. అజయ్ సారధి రెడ్డి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 20 తరంగాలు:** నిన్న మల్యాల జే వి ఆర్ హెచ్ ఆర్ ఎస్ కేంద్రంలో పనిచేసి మరణించిన కుటుంబాల, కుటుంబ సభ్యులకు మరియు అర్హత ఉన్న స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ నిన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉద్యాన కళాశాల ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి అజయ్ సారధి రెడ్డి, రేషపల్లి నవీన్ మాట్లాడుతూ గతంలో అనేక ఎళ్లుగా టైం స్కేల్ మరియు క్యాజువల్ కార్మికులుగా పనిచేసి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులముకు మరియు స్థానికులకు ఉద్యాన కళాశాలలో సర్క్యులర్ మెమో నెంబర్ 57 86 ల్యాబ్ 99 ను పరిగణలోకి తీసుకొని నూతనంగా ఏర్పాటైన ఉద్యాన కళాశాల మల్యాల లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో జీవో ఎంఎస్ నెంబర్ 110 తేదీ 19 20 23 కొండా లక్ష్మణ్ ఉద్యాన యూనివర్సిటీ తెలంగాణలో సుమారు 79 పోస్టులలో తక్షణమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. గతంలో ఎన్నో ఏళ్లుగా మల్యాల లో పనిచేసే మరణించిన కుటుంబ సభ్యుల వారసులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు.సందర్భంగా కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటలక్ష్మి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె షరీఫ్, యాకూబ్ పాషా, శ్రీను, శ్రీశైలం,బీజాన, ఖదీజా, మైబు సుల్తానా, వసుమతి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, తండా శ్రీనాథ్, డి రమేష్, నరేష్, బాలు, సాయి, రఫియా, రాములమ్మ, నసీమా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన కుమారుడు గాదెగొని రాజు



**చెన్నారావుపేట మార్చి 20 ( తరంగాలు)** చెన్నారావుపేట మండల కేంద్రంలోని గాదెగొని సదయ్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజు సంధ్య చెన్నారావుపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల బోజెర్వు గ్రామంలో చదువుతున్న సుమారు 30 మంది విద్యార్థులకు ప్లేట్లను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే సెవ భావాన్ని కలిగి ఉండాలని క్రమశిక్షణతో చక్కగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెద్దల పట్ల గౌరవం తల్లిదండ్రుల పట్ల ప్రేమ ఆప్యాయతలు కలిగిఉండాలనివిద్యార్థులకుసూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రవీందర్ ఉపాధ్యాయులు పి విజేందర్ రావు, యు.పరమేశ్వర్ ,వి.రమేష్ అంగన్వాడి సిబ్బందిస్వర్ణలత, అమ్మాజీసుజాత,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సహో ఫోటో గ్రాఫర్‌కి ఆర్థిక సహాయం



**కేసముద్రం, మార్చి 20, (తరంగాలు)** కేసముద్రం మండల ఫోటో మరియు వీడియోగ్రఫీ సంఘం సభ్యులు బండారు శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి తోటి కేసముద్రం మండల ఫోటో,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ వారు 25,500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వరంగల్ చందన కలర్ ల్యాబ్ సూరిబాబు 25 కేజీల బియ్యం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు కూర్న నగేష్,గౌరవ అధ్యక్షులు అనుమాస కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూజారి యుగేందర్,కేసముద్రం మండల కార్యదర్శి చందు దామోదర్,కోశాధికారి బొల్లు సంపత్,జిల్లా ఉపాధ్యక్షులు ఠాకూర్,అనిల్ సింగ్,మండల ఉపాధ్యక్షులు ఎండి రజాక్,కుర్నా రమేష్,అనుమాస రవి,చేతి సంతోష్,ఎండి రహమాన్, బండారి సంపత్ ,బండారి అనిల్, వనపర్తి రాము,దండు కర్ణాకర్,గొట్టం కిరణ్,డోలి రాజేష్,సంతోష్,శ్రీనివాస్,ప్రవీణ్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదు...దొంగల పాలన

**-రైతు బంధు లేదు.. రైతు భీమా లేదు**

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




**దేవురుప్పుల,20మార్చి, తరంగాలు:** ఇది ప్రజా పాలన కాదని... అంతా దొంగల పాలన అయిందని బీఆర్ఎస్ నేత,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు.ఎండిన పంట పొలాలకు ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాలం తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని.. రైతు బంధు లేదు,రైతు బీమా లేదు.. రైతులకు 24 గంటల కరెంట్ లేదని విమర్శించారు.గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ రైతు నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఎండిన పంట పొలాలకు ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇది ప్రజా పాలన కాదని... అంతా దొంగల పాలన అయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతోందని.. ధర్నా వద్దు మూడు రోజులలో నీళ్లు ఇస్తామని అధికారులు ఫోన్ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు పంట నష్టపరిహారం కింద పది వేలు ఇచ్చిన మహాత్ముడు కేసీఆర్ అని అన్నారు. పంటలు ఎండిపోయిన తరవాత నీళ్లు ఇచ్చి ఎం లాభమని అన్నారు. రైతు కండ్లలో నీళ్ళు తప్ప ఆనందం లేదని, రైతులకు వెంటనే ఇరవై ఐదు వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఎర్రబెల్లి దయాకర్ రావు మరొక్కసారి డిమాండ్ చేశారు.కాగా పార్టీ మారాలని ఎవరు ఒత్తిడి చేసినా మారేది లేదని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. తాను పోలీసులతో బెదిరించి ఇల్లు రాయించుకున్నానని శరణ్ చౌదరి అనే వ్యక్తి చేసిన ఆరోపణలకు వివరణ ఇచ్చారు. తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో నిజాయితీగా ఉన్నాయని అన్నారు.తనపై కేసులు పెట్టాలని అనేక మంది ప్రయత్నాలు చేశారని తెలిపారు. శరణ్ చౌదరి అనే వ్యక్తి తనపై ఆరోపణలు చేసినట్లు మీడియాలో చూశానని, తన విచారణలో అతడు బీజేపీలో ఉన్నట్లు తెలిసిందన్నారు. భూముల దందాలు, మోసాలు చేస్తున్నాడని అతడిని బీజేపీ తొలగించిందని చెప్పారు. ఎన్నారైలను కూడా కోట్ల రూపాయాలు మోసం చేసినట్లు తెలిసిందని అన్నారు. అతనితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఎర్రబెల్లి స్పష్టం చేశారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి,20మార్చి,తరంగాలు:** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) 5 చెక్కులు సుమారు 2లక్షల 50 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు పంట రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే



నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. గురువారం నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.దీనిపై అర్హులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం,గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు.గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, చల్లా సుమంత్,డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

**-రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**-పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి సురేఖ**



**వరంగల్ ప్రతినిధి,20మార్చి,తరంగాలు:** వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండజిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య,సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్,అధికారులు మంత్రికి వివరించారు.ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని,సోమవారం నుండి విద్యుత్ లైట్లను,తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రికి వివరించారు.అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.చెరువు పూడికతీత పనులు,అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు.చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,కుడా పీవో అజిత్ రెడ్డి,జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి సీతక్క (అనసూయ)










**-రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూత.**

**-గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ అధిక నిధులు కేటాయిస్తుంది.**

**-అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు.**

**-ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల ద్వారా వారి దామాషా ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**-రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి.... ధనసరి సీతక్క, అనసూయ.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 20 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం పరిధిలో లక్ష్మీనరసింహపురం, కోడిపుంజుల తండా, మొట్ల తిమ్మాపురం, కోటగడ్డ, కొత్తగూడెం మండలం గాంధీ నగర్ గ్రామాలలో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, లతో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీనరసింహాపురంలో మూడు కోట్లతో నిర్మాణం, కోడిపుంజుల తండా లో కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణం, మొట్ల తిమ్మాపురం లో రెండు కోట్ల తో వంతెన నిర్మాణం, కోట గడ్డ లో 4.72 లక్షలతో రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలు అనే తేడాలు లేకుండా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని అందులో గిరిజన గ్రామాల ప్రజలు సౌకర్యార్థం అంతర్గత రోడ్ల నిర్మాణం విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు, ఇండ్లు లేని నిరుపేదలకు చేయూతను అందించడానికి ప్రతి నియోజకవర్గానికి 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల యువతకు నాలుగు లక్షల ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని, మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను కల్పిస్తూ, అండగా ఉంటున్నామని, ఐ టి డి ఎ పరిధిలోని గిరిజన గ్రామాలలో సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు వివిధ సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు,రైతు భరోసా, రైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు, కొత్తగూడెం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో గిరిజన ఆశ్రమ సంక్షేమ ఉన్నత పాఠశాల కాలేజ్లలో జగతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు, ఆసక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు, రైతు వేదికలో ఆడపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వాటి ద్వారా ఆడపడుచులు గౌరవప్రదంగా ఉందన్నారు,

కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి, ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, జిల్లాలోనీ తన నియోజకవర్గం లో అంతర్గత రోడ్ల, నిర్మాణం ,వంతెనల నిర్మాణం వివిధ అభివృద్ధి పనులకు సుమారు 10 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం సంతోషకరంగా ఉందని, బయ్యారం పెద్ద చెరువును ఆధునికరించాలని, నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, సంబంధిత ఉన్నత అధికారులు, మూల మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని,విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి





**-ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు తగిన ఏర్పాట్లను చేయాలి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 20 తరంగాలు:** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,మరిపెడ మండలం సూర్యాపేట రోడ్డులో గల కేజీవిబీ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో పాఠశాలలలో తగిన సౌకర్యాలు కల్పిస్తూ రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, డైట్ మెనూ పక్కాగా పాటించాలని,సూచించారు,

రాష్ట్రస్థాయిలో జిల్లాను అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు గత కొన్ని రోజుల నుండి ప్రణాళికా ప్రకారం విద్యాశాఖ ముందుకు వెళ్లిందని అందుకు అనుకూలంగా చర్యలు తీసుకొని ప్రతీ సబ్జెక్టు వారీగా విద్యాబోధనలు అందించడం జరిగిందని అన్నారు,రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు, వసతి గృహం లోని కిచెన్ షెడ్డు, తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు, భోజనం సిద్ధం చేసే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం వడ్డించాలని సూచించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లవారీగా తగిన మందులు ఓఆర్ఎస్ సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలని, తీవ్రమైన ఎండల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామపంచాయతీలు మున్సిపల్ వారిగా విస్తృత ప్రచారం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు, మందుల స్టాక్ రిజిస్టర్, హాజరు వివరాలను, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను తనిఖీ చేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అమీనాబాద్ మోడల్ స్కూల్ లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

**ముఖ్యఅతిథిగాచెన్నారావుపేటఎంఈఓ బైరి సరళ**




**చెన్నారావుపేట మార్చి 20 (తరంగాలు)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ ఆదర్శ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్ జ్యోతి అధ్యక్షతన ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా హర్యానా సాంస్కృతిని పిల్లలకు అవగాహన చేయించేందుకు ఫ్యాన్సీ డ్రెస్, ఆహార పదార్థాల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని సరళ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే భారత దేశ సమైక్యత ను అవగాహన చేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానోఉపయోగపడుతాయని తెలిపారు.ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం. వివిధ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రజల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించడం, భాష, సాహిత్యం, వంటకాలు, పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పర్యాటక రంగాలలో కార్యకలాపాలను నిర్వహించడం దీని లక్ష్యం.ఇది వివిధ రాష్ట్రాల ప్రజల మధ్య బంధాలను బలపరుస్తుంది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనేది మరింత ఐక్యమైన మరియు సాంస్కృతికంగా అవగాహన ఉన్న భారతదేశాన్ని రూపొందించడానికి ప్రయత్నించే ప్రభుత్వ కార్యక్రమం.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్. జ్యోతి తో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 20 తరంగాలు:** జిల్లా కేంద్రం,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం.కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర భారతదేశంలో స్వతంత్రం కోసం పోరాటం చేసిన గొప్ప పార్టీ, అదే కాకుండా సుమారు 60 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర కలలు సహకార చేసిన పార్టీ రాష్ట్రం కోసం ఇచ్చిన మాటను తూచా తప్పకుండా రాష్ట్ర కలను సహకారం చేసి నేడు ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఏదైతే వాగ్దానం ఇచ్చారు ఆ మాటలు నిజం చేస్తూ 42% బీసీలకు రాజకీయ ఉద్యోగ రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీలో తీన్మార్ చేస్తూ, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేస్తూ గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పిలో నెట్టేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల ను తీరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ఎక్కడ కూడా పొరపాటు జరగకుండా అమలు పరుస్తూ పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నెహ్రూ సెంటర్ వద్ద నేడు అనగా 21/03/2025 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు టిపిసిసి రాష్ట్ర ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరుగుతుంది..కావున ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, మహిళా విభాగం యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ విభాగం ఐఎన్టియుసి విభాగం నాయకులందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు... ఘణపురపు అంజయ్య. మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు.

## మౌంటెన్ బైక్ సైక్లింగ్ విజతను ఘనంగా సన్మానించిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బిర్ల ఐలయ్య మరియు జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ఆలేరు ఆర్సీ, మార్చి 20(తరంగాలు):** భూక్యా ప్రసాద్ నాయక్ 9th క్లాస్ సిద్దిపేట ప్రభుత్వ పాఠశలలో సిద్దిపేటలో హాస్టల్ లో ఉంటూ కేలో ఇండియా ఆకడామీలో శిక్షణ పొందుతున్నాడు. ఇటివల జరగిన 9వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగింది. అందులో టైమ్ ట్రాయల్ 6కీమీ సిల్వర్ మెడల్ మాస్ స్టార్ట్ 10 కీమీ గోల్డ్ మెడల్ సాధిచడం జరిగింది.మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 28 నుండి 31 వరకు జరుగు పోటీలకు తెలంగాణ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. హర్యానాలో పార్టిసిపెంట్ చేయబోతున్నాడు. జాతీయస్థాయిలో గెలిచి ఆలేరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. తన వంతు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్, రాజపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్య నాయక్, పుట్టే గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, వినోద్ నాయక్, పాల్గొన్నారు.

# అగమ్య గోచరంగా ప్రభుత్వ పాఠశాలలు



**నల్లబెల్లి / మార్చి 20 తరంగాలు:**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పాఠశాల ల పరిస్థితి చూస్తుంటే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా వుంది ఒకప్పుడు మండలం లో ఒక పాఠశాల లోనే 250 నుండి 300 మంది విద్యార్థులు వుండేవారు ఇపుడు ఒక పాఠశాల లో కనీసం 100 మంది కూడా వుండటం లేదు ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత 100% వుండేది ఇప్పుడు ఉత్తీర్ణత 100 శాతం ప్రైవేట్ పాఠశాలలో వుంటుంది. దీనికి కారణం ఏమిటో ప్రభుత్వ ఉపాధ్యాయులు తెలియజేయాలి ఒకప్పుడు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోని విద్యను అభ్యసించేవారు కానీ ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలకు ఎందుకు మొగ్గ చూపుతున్నారు. ప్రభుత్వం బడిబాట కార్యక్రమం లేనప్పుడు విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉండేది కానీ బడిబాట కార్యక్రమం జరుగుతున్న కూడా పాఠశాలలో విద్యార్థులు సంఖ్య చాలా తక్కువగా ఉంది ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయానికి రారు వచ్చిన వారి పనులు వారు చేసుకోవడం తప్ప పిల్లలకు వాళ్ళ అనువైన రీతిలో విద్యను అభ్యసించకపోవడం మరియు పాఠశాలలోనే ఉపాధ్యాయులకు సంబంధించిన వ్యక్తిగత పనులు చేసుకోవడం ఇలాంటివి ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్నాయి ఏకంగా పాఠశాలలను షాపింగ్ గా మరొక విధంగా వాడుకోవడంతో చూస్తున్న గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపడానికి ఆసక్తి చూపటం లేదు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు అవగాహన అనేది ఉండాలి కానీ ఇప్పుడున్న ఉపాధ్యాయులకు విద్యార్థులపై ఏలాంటి అవగాహన లేకపోవడం విద్యార్థులు చెడుదారులు పడుతున్న ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదు. అందుకే ప్రజలు ప్రభుత్వం ఎన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రైవేట్ పాఠశాల వైపే తమ పిల్లలను పంపించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఒక పాఠశాలలో షాపింగ్ చేస్తున్న వివరాలు త్వరలో

## అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలి



**నర్సింహులపేట మార్చి 20 తరంగాలు**
అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయుటకు నర్సింహు ల పేట మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం పెద్ద నాగారం సబ్ స్టేషన్ లో తొర్రూర్ డి ఈ మధుసూదన్,ఏ ఈ పాండు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది అందరు సకాలంలో అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని సూచించారు అలాగే విద్యుత్ సిబ్బందికి పనిముట్లను ఎర్త్ డిశ్చార్జ్ రాడ్లను మరియు హెల్మెట్లు అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు , లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## బ్యాంకర్లతో సమీక్షించిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ మార్చి 20 తరంగాలు**
మహబూబాబాద్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ.. రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని తెలిపారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు అడిగి తెలుసుకున్నారు.

# పదవ తరగతి పరీక్ష సెంటర్ల సందర్శించిన బైరి సరళ

**చెన్నారావుపేట మార్చి 20 (తరంగాలు)**
గురువారం చెన్నారావుపేట మండలం లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మండల అధికారులు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.రేపటి నుండి ఏప్రిల్ 3 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయి అని తెలిపారు.పరీక్ష సమయం ఉదయం 9.30.నిమిషాల నుండి మధ్యాహ్నం 12.30.నిమిషాల వరకు వుండును.పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రం నకు ఉదయం 9 గంటల వరకు ఉండాలని అధికార్లు తెలిపారు. మండలం లోని హైస్కూల్ చెన్నారావుపేట మరియు అమీనాబాద్ లోని మోడల్ పాఠశాల యందు పరీక్ష కేంద్రం లను ఏర్పాటు చేయడం జరిగింది అని మండల విద్యా శాఖా అధికారిని బైరి సరళ గారు తెలిపారు. చెన్నారావుపేట హైస్కూల్ యందు 174 మంది అందులో బాలురు 83,బాలికలు 91విద్యార్థులు మరియుమోడల్ స్కూల్



యందు 258 మంది విద్యార్థులు అందులో120 బాలురు, 138 బాలికలు పరీక్షలకు హాజరుఅవుతున్నారని ఎం.ఈ. ఓ. సరళ గారు తెలిపారు. ఈ రెండు సెంటర్ల యందు విద్యార్థులకు త్రాగునీటి వసతి,టాయిలెట్స్,కరెంట్,ఫ్యాన్స్, డెస్క్ లు, వైద్య సౌకర్యం అన్నీ వసతులు కల్పించడం జరిగిందని చీఫ్ సూపర్డెంట్ లు పాపమ్మ,వెంకటరామం తెలిపారు.ఈ పరీక్షలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్. ఐ. రాజేష్ రెడ్డి గారు తెలిపారు.పరీక్ష సెంటర్ దగ్గరలోని మీసేవ కేంద్రాలు,జిరాక్స్ సెంటర్ లు పరీక్ష సమయం లో నడుపకూడదు అని వారికి హెచ్చరించడం జరిగింది అని ఎస్ ఐ.రాజేష్ రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమం లో చీఫ్ సూపర్డెంట్లు పాపమ్మ, వెంకటరామం,డిపార్టుమెంటు ఆఫీసర్లు వెంకట రామ్ నర్సయ్య,రామ చంద్రు మరియు ప్రిన్సిపాల్ జ్యోతి,ఉపాధ్యాయులు కిషోర్,రవి, యాకయ్య,పోలీసు సిబ్బంది,ఆఫీసు సిబ్బంది , సీఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి.

**-పట్టణంలో భారీ ర్యాలీ**
**-సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా.**


**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 20 తరంగాలు:**
జిల్లాలో ఇసుక సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని, వెల్ఫేర్ బోర్డులో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువరం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తర్వాత సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారి హాల్యానాయక్కు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఆకుల రాజు, కుంట ఉపేందర్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవఅధ్యక్ష కార్యదర్శులు బాణోత్ శంకర్, తాడబోయిన శ్రీశైలం మాట్లాడుతూ జిల్లాలో ఇసుక సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని రూపొందించే క్రమంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటన చేసిందని, అలా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని వారు






డిమాండ్ చేశారు. నదులు, ఏరులు, వాగులు,, చెరువులు, కాలువల్లో సహజ సిద్ధంగా దొరికి ఇసుక నేడు ఖరీదైన సరుకుగా మారిందని తెలిపారు.ఇది ఇసుక మాఫియా చేతిలో పడి బాగా ధర పెరిగిందని అన్నారు. అదిరాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీ ప్రకటించిన తర్వాత ఇసుక దొరకడం ఇబ్బందిగా మారిందని గతంలో టన్ను వెయ్యి రూపాయలకు దొరికేది నేడు 2000 రూపాయలు పెట్టిన దొరకడం లేదని, దీనితో నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని వారు తెలిపారు. కార్మికులు పనులు దొరక్క పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని వారు తెలిపారు. వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత 6 నెలల నుండి నిలిపివేశారని దానితో పేర్లు నమోదు చేసుకోవడానికి, రెన్యువల్, క్లెయిమ్ కోసం కార్మికులు ఇబ్బంది పడుతున్నారని కావున వెంటనే బోర్డు ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల నాయకులతో సలహా మండలి ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, పెళ్లికానుకలను లక్ష రూపాయలకు పెంచాలని సిఐటియు నాయకులు కోరారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిలను అందజేయాలని కోరారు. అలాగే భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల కార్మిక శాఖ అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ మీటింగ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు గారే కోటేశ్వరరావు, కారపాటి వెంకన్న,ఎల్. శ్రీనివాస్, భూక్యా రాము, భూక్య బిచ్యా, గుణగుంట్ల రాము, సిరిపురం శ్రీశైలం, పసుపులేటి యాదగిరి, ఎస్.కె మౌలానా, జడ శ్రీనివాస్, ముల్క మురళి, పొనుగోటి యాదగిరి, రహీం భాష, దస్తగిరి, కొండయ్య, ఈర్రి సుధాకర్, తూర్పాటి ప్రసాద్, మార్క సాంబయ్య, తడకమళ్ళ ఐలయ్య సిఐటియు నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, పాలబిందల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను తుంగలో తొక్కుతున్న వైన్ షాప్ యజమానులు





**నల్లబెల్లి / మార్చి 20 తరంగాలు:**
వరంగల్ జిల్లా నల్లబెల్లిలో వైన్స్ యాజమాన్యం మాత్రం ఇష్టారాజ్యంగా మద్యవిక్రయాలు చేపట్టడంపై మండల ప్రజలు ఆశ్చర్యానికి లోనూ అవుతున్నారు. ఈ వైన్ షాప్ నిర్వాహకం వలనే గతంలో ఎన్నడు లేని విధంగా మండలం లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా దర్శనమిస్తున్నాయి. నిబంధనల మరిచి ఎవరికి వారే ఇష్టారాజ్యంగా మద్యం కొనుగోలు చేస్తూ తమ తమ గ్రామాలలో దర్జాగా అనాధికార బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు. పర్మిట్ రూములు మద్యం ప్రియులకు ఎల్లపుడూ అందుబాటులోని ఉంటున్నాయి మండల వైన్ షాప్ నిర్వాహకులు ఇలా నిర్వహిస్తే గ్రామాల్లో బెల్ట్ షాపులు కూడా పరిమితులు లేకుండా పోతున్నాయి. ఇది ఇలాగే కొనసాగుతే ముందు ముందు మండలంలో మద్యం కు బానిస అయ్యే వారి సంఖ్య పెరుగుతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా మందు బాటిల్ ల ను పట్టుకొని ఆ మరుసటి రోజు వారికి అప్పగించడం ఏంటని మండల ప్రజలు మహిళలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ముందు ముందు ఇలానే కొనసాగితే మండలంలో నిత్యవసర సరుకులు దొరకకపోయినా మద్యం మాత్రం దొరుకుతుందని మద్యం ప్రియులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇలానే కొనసాగితే యువత మద్యం కు బానిసలు అవుతారని ప్రజలు అంటున్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాల వెలికితీసే వేదిక యువ ఉత్సవ్







**-మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నెహ్రూ యువకేంద్ర మై భారత్**

**-ప్రశంసించిన జిల్లా డి.ఎస్.పి శ్రీనివాస్.**

**మహబూబాబాద్ జిల్లా, బ్యూరో మార్చి 20 తరంగాలు:**
విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా నెహ్రూ యువకేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ నిలిచిందని జిల్లా డి.ఎస్.పి ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూహెచ్ కళాశాలలోకార్యక్రమ నిర్వాహకులైన నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అనే అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.భారత ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో భాగంగా యువ ఉత్సవ్‌లో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపడుతున్న కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరం అని అన్నారు.యువ ఉత్సవ్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా జిల్లా డి.ఎస్.పి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయా నైపుణ్యాలను వెలికితీసే విధంగా నెహ్రూ యువకేంద్ర మై భారత్ యువ ఉత్సవ్ నిలిచిందని కొనియాడారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. సీడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి మాట్లాడుతూ, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు. యువతీ యువకులు ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకోవాలని సూచించారు. జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సిలర్ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యువత చదువుతో పాటుగా పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై సైతం దృష్టి పెట్టాలని కోరారు. విజేతలుగా నిలిచే విధంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా సైన్స్ అధికారి అప్పారావు గారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. విజేతలకు సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని యువత ఇంత గొప్పగా వారి కలను ప్రదర్శించడం గొప్ప అనుభూతి అని వారు కొనియాడారు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత కేరింతల నడుమ జోరుగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకలు







**-వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ**

**కుత్బుల్లాపూర్, 20 మార్చి (తరంగాలు).**
సూరారం 129 డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారితో పాటుగా ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని, విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు మా అభినందనలు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోసాలకు పాల్పడిన నిన్ను.."మోసగాడు" మాధవరం కృష్ణారావు అని ఎందుకు అనకూడదు..?

**-కూకట్పల్లి కాంగ్రెస్ ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న**



**కూకట్ పల్లి ,20 మార్చి (తరంగాలు).**
ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా? వంద పడకల ఆసుపత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా? ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మిస్తానని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా? మూతబడిన ఐడిపిఎల్ ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా వెళ్లి గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా? అమాయక ప్రజలు నీవు చెప్పిన మోసపూరితమైన మాటలు నమ్మి, ఓట్లేసి నిన్ను గెలిపించారు, ఇప్పుడు మోసపోయారు. నీ మాటలు నమ్మే కదా ఓట్లు వేసి నిన్ను బలంగా గెలిపించారు. ఇప్పుడు వీళ్లందరి పరిస్థితి ఏంది. వీళ్ళందర్నీ నువ్వు మోసగించినట్లే కదా...!? ఇన్ని మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు పిలవరాదు? అంటూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రంగా ఆగ్రహించారు. గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నీవు పట్టుమని ఒక గంట సేపు నీ కార్యాలయంలో కూర్చున్నావా? అటు పేద ప్రజలు నివసించే మురికివాడల ప్రాంతాల్లోకి వెళ్లి పట్టమని ఒక గంట పాటు వారి సమస్యలు తెలుసుకున్నావా? అని ఎద్దేవా చేశారు. గత కొన్ని ఏళ్ల క్రితం మాజీ కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటి? ప్రస్తుతం ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటో..! ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఈడి అధికారులకు మాత్రమే తెలుసునని అన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్యకర్తలు, నియోజకవర్గం కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలు ఎవరొచ్చినా వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆదరిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఒక అర్ధగంట ఉంటే చాలు, ఆ తర్వాత నువ్వు ఎక్కడ వెళ్తావో, ఏం చేస్తావో ఎవరికీ తెలియదు, కేవలం నీకు, నీ అనుచరులకు మాత్రమే తెలుసు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి లక్ష్మయ్య, కూకట్పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, గజానంద్, జెల్లా శివా, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో నామినేషన్ వేసిన న్యాయవాది జె.అఖిల రావు



**కూకట్ పల్లి, 20 మార్చి (తరంగాలు).**
కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ కు ఈ నెల 27 న జరగుతున్న ఎన్నికలలో భాగంగా న్యాయవాది జె.అఖిల రావు ఈ రోజు సీనియర్ న్యాయవాదులు మరియు తన తోటి సహచర న్యాయవాదుల తో పాటు కలసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు జీపీ రాజేశ్వర్ రావు, నవనీత్ రావు, దండే శ్రీనివాస్ రావు, ప్రకాశ్ రావు,తాండ్రా రమేష్ గౌడ్, వినోద, ఆదిత్య, విష్ణువర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, యాదయ్య, రాజేశ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇఫ్తార్ విందులో విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు




**కూకట్ పల్లి ,20 మార్చి (తరంగాలు).**
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్లో మొయిజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పీఏసీ చైర్మన్ ఆర్కెపూడి గాంధీ ఎమ్మెల్యే, ఎక్స్ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, సాదు ప్రతాపరెడ్డి, కర్కపెంటన్న, జున్ను భాష, అక్బర్, నజీర్, రహేమ్మన్, కొమ్ము బాబు, రాజా ముదిరాజ్, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కోలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు వివాహ విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,20 మార్చి (తరంగాలు).**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కోలన్ వెంకట్ రామ్ రెడ్డి వివాహ విందులో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి.

**మాజీ ఎంపిటిసి.... మాదాసు.**

**పాలేరు ఆర్సీ 20 మార్చి (తరంగాలు).**
కూసుమంచి నేటి నుండి 10 వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రస్తుత వాతావరుణ దృశ్య పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య ప్రాథమిక వైద్య శిబిరం, మంచి నీటి సౌకర్యాలు ఏర్పాటుచేయాలి.విద్యార్థినీ విద్యార్థులకు కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ శుభాభినందనలు తెలియజేశారు.ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి లక్ష్యంపైనే గురిపెట్టాలని తెలియజేసిన్నారు.